www.prajasakti.com

# ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 | 8 పేజీలు | తూర్పుగోదావరి | కాకినాడ | కోనసీమ

# ఓట్ల కోసం ప్రలోభాల వల

**▶ హోమ్ ఓటింగ్ నుంచే నగదు ఎర**
**▶ పోలింగ్‌కు ముందే ఓట్ల కోసం ప్లాన్**

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

హోమ్ ఓటింగ్ నుంచే తాయిలాలకు అభ్యర్థులు తెర లేపారు. ఈ నెల 7న జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఓట్లకు గాలం వేసేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. పనిలో పనిగా ఏప్రిల్ 13న జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సమాచారం. ఒక్కో ఓటుకు రూ.1000 నుంచి రూ.1500 చొప్పున కొనుగోళ్లకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కూటమి అభ్యర్థులు 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ప్రచారంలో అభ్యర్థులంతా వారి నియోజకవర్గాల్లో దాదాపుగా పూర్తి చేశారు. తమ పార్టీల మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రకటనలు, హోర్డింగ్‌లతో మొదలై ఫోన్‌కాల్స్, సోషల్ మీడియా, యూట్యూబ్ తదితర ప్రసార మాధ్యమాలను వినియోగించుకున్నారు. ఓటర్లను ఓటేయాలని వేడుకుంటున్నారు. ఆ వెనుకే మిగతా పని పూర్తి చేయాలని తహతహలాడుతున్నారు. ఈ నెల 7న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత మేర పోలింగ్‌కు ముందుగానే పంపిణీ వ్యవహారం పూర్తి చేయాలని యోచిస్తున్నారు. ఓటర్ల జాబితా ఇప్పటికే అభ్యర్థుల వద్దకు చేరటంతో వార్డుల వారీగా ద్వితీయ శ్రేణి నాయకులు ఓటర్లను కలుస్తున్నారు. అభ్యర్థుల అనుయాయులు కొందరి నివాసాల్లో నగదు డంప్ చేశారని, పోలింగ్‌కు వారం ముందుగానే ఇవి పంపకానికి తరలించి ఓటుకు వెయ్యి నుంచి 3 వేలు ఇస్తారంటూ ఇంకో ప్రచారం. లక్ష ఓట్లు తగ్గకుండా రూ.వెయ్యి నుంచి రూ.1500 చెల్లించడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్టు మరో ప్రచారం జరుగుతోంది. పట్టణాల్లో మహిళా పొదుపు సంఘాలను దాదాపు అందరూ టార్గెట్‌గా పెట్టుకున్నారు. మహిళా గ్రూపు సమావేశాలు ప్రతి నెలా 1



నుంచి 8వ తేదీ లోపు జరుగుతాయి. కాబట్టి ఆలోపే ఒక్కొక్క గ్రూపునకు లెక్క కట్టి మరీ ముందస్తుగా అందజేసే ప్రయత్నాల్లో కొన్ని పార్టీలు ఉన్నాయి. మహిళా పొదుపు సంఘాలు ఎక్కడ సమావేశం కావాలని వారిలో వారు చర్చించుకున్న తర్వాత వారు ఎంత మొత్తం ఆశిస్తున్నారో.. తామెంత ఇవ్వదలచామో వారి చెవిన వేస్తున్నారు. ఒక్కొక్క మహిళా గ్రూపులోనూ పది నుంచి 12 మంది సభ్యులుంటారు కాబట్టి రూ.పది వేలు తక్కువ కాకుండా రూ.15 వేలుకు మించకుండా చెల్లించేందుకు కొందరు రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అన్ని గ్రూపులకూ డబ్బు పంపిణీకి రంగం సిద్ధం చేసినట్టు కొందరు ఫిర్యాదులకు దిగుతున్నారు. ఈ తరుణంలో పోలీసులకు ఉప్పు అందితే మహిళా సంఘాలు సమావేశాలు వాయిదాలు పడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు రెండు లక్షలు పైగానే ఉన్న మహిళా గ్రూపులను టార్గెట్‌గా ఎంచుకుని పంపిణీకి ప్లాన్ చేసినట్టు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని సంఘాలకు వారు అడిగినంత మేర సొమ్ము అందజేసినట్టు వినికిడి. ఇంకో వైపు సామాజిక వర్గాల వారీగా ఓటర్లను గుర్తించి సామాజిక వర్గ పెద్దలతోనే ఓటుకు నోటు పంపిణీ చేసేందుకు పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. ఎలాగూ ఎన్నికల సంఘం ఒక కన్నేసి ఉంచినందున పెద్ద మొత్తంలో నగదు తీసుకుని ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేయడం కుదరదని భావించి ఇప్పుడు ఆయా ప్రాంతాలను ఎంచుకొని సామాజిక వర్గ పెద్దలతోనే పని పూర్తి చేసేందుకు యోచిస్తున్నారు. కూటమి అభ్యర్థుల ఎదుట ఇప్పటికే ఆయా సామాజిక వర్గాలు నేరుగానే తమ డిమాండ్లను ప్రస్తావిస్తున్నారు. పనిలో పనిగా మద్యం పంపిణీకి రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలలో విక్రయలపై ఇప్పటికే కట్టడి చేసిన విషయం విదితమే. ముందుచూపుతో మూడు నెలలు ముందుగానే ఎక్కడికక్కడ అభ్యర్థులు క్వార్టర్ బాటిళ్లను డంప్ చేసినట్టు తెలుస్తోంది.

సభకు హాజరైన జనం, ప్రసంగిస్తున్న పవన్

## ఆడబిడ్డల రక్షణకు చట్టం తెస్తాం

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కోటనందూరు

ఆడబిడ్డల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. తుని పట్టణంలో వారాహి విజయ భేరి సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. పదేళ్లుగా ప్రజల కోసం పార్టీని నడుపుతున్న తాను యువతను రెచ్చగొడుతున్నానని వైసిపి నేతలు విమర్శిస్తున్నారన్నారు. కాపు రిజర్వేషన్లపై సాధ్యసాధ్యాలను ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు మోడీ నేతృత్వంలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. మంత్రి దాడిశెట్టి రాజా అక్రమాలకు హద్దు అదుపూ లేకుండా పోతోందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామన్నారు. స్త్రీలకు రక్షణ కల్పించడంతోపాటు రద్దు చేసిన 13 పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఇబిసి కోటా కల్పిస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇటీవల ఆమె ప్రకటన చేసే వరకు ముద్రగడకు కుమార్తె ఉన్నారన్న సంగతే తనకు తెలియదన్నారు. జనసేనలో ఆయన కుమార్తె, అల్లుడు చేరతారని వచ్చినప్పటికీ ముద్రగడకు విలువ ఇచ్చి ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటానన్నారు. ముద్రగడ గౌరవాన్ని కాపాడతానని చెప్పారు. పార్టీలు వేరైనా ఆయనను ఎప్పుడూ గౌరవించే వ్యక్తిని అన్నారు. ఆయన కుమార్తె, అల్లుడు త్వరలోనే ముద్రగడకు చెప్పి జనసేనలోకి ఆహ్వానిస్తానన్నారు. కుటుంబాలు, కులాలు, పార్టీలను కలిపే వాడిని తప్ప విడదీసే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. స్థానికంగా పోటీ చేస్తున్న టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి యనమల దివ్యను, జనసేన పార్టీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే అని, వైసిపి అవినీతి కోటలు బద్దలు కొట్టి సంక్షేమ పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో మాజీ మంత్రి వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రమాదం

**తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు**

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రమాదమని తెలంగాణ పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక పాత సోమాలమ్మ వీధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలకు కేవలం 7 లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగిన ఈ పదేళ్లలో టిడిపి, వైసిపి పాలన చూసిన విద్యార్థులు, యువత కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపి, టిడిపిని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పిసిసి అధ్యక్షునిగా పనిచేసిన గిడుగు రుద్రరాజు శక్తియుక్తులను, పార్టీ పట్ల చిత్తశుద్ధిని గుర్తించి ఆయనను ఎంపీగా గెలిపించాలని శ్రీధర్ బాబు కోరారు.

మాట్లాడుతున్న తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు

బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందన్నారు. రిజర్వేషన్లు ఎత్తేయాలని చూస్తున్నారన్నారు. వివిధ మతాలు, వర్గాలు, కులాలు ఉన్న ఈ దేశం సెక్యులర్ విధానంలో నడుస్తుంటే, ఈ స్ఫూర్తిని దెబ్బతీయాలని చూస్తున్నార విమర్శించారు. రాహుల్ గాంధీ చేపట్టిన, భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్రలకు మంచి స్పందన లభించిందన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకున్న రాహుల్ ధైర్యాన్ని ఇస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానిగా చేస్తే, దేశంలోని పేద వర్గాలు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు భరోసా లభిస్తుందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ పదేళ్ల కాలంలో ప్రత్యేక 2లో..

## కార్టూ'నిజం'




## ప్రధాని మోడీ సభకు భారీ ఏర్పాట్లు

**మూడు హెలిప్యాడ్‌లు ఒకే చోట**
**మోహరించిన కేంద్ర బలగాలు**

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వేమగిరి జాతీయ రహదారి పక్కన సోమవారం బిజెపి, టిడిపి, జనసేన కూటమి విజయ శంఖారావం బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పాల్గొంటున్నారు. ప్రధానమంత్రి వస్తున్నందున పూర్తి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. బొమ్మూరు భూలోకమ్మ గుళ్ల సమీపంలో ముగ్గురికీ వేర్వేరుగా హెలిప్యాడ్‌లను సిద్ధం చేస్తున్నారు. ప్రధానమంత్రికి జాతీయ రహదారితో సంబంధం లేకుండా బహిరంగ సభ సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రధానమంత్రి భద్రతాధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధానమంత్రి హెలిపాడ్‌కు చేరుకున్నాక రహదారులన్నీ నిలుపుదల చేయడంతో ఈ బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తీవ్ర అంతరాయం కలగనుంది. అందుకునే ప్రధానిమంత్రి రాకకు ముందే సభా స్థలానికి ప్రజలు వచ్చేలా ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులకు ఏలూరు ఐజి అశోక్ కుమార్ సూచించారు. శనివారం బిజెపి నాయకులు కాశి రాజు, కె.లక్ష్మీనారాయణ, ఆకుల శ్రీధర్, అడబాల రామకృష్ణ, పడాల నాగరాజు, కొల్లివలస హరిక తదితరులతో వేమగిరి సభా ప్రాంగణం వద్ద ఐజి, కేంద్ర బందం చర్చించారు.

ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

**ప్రధానమంత్రి కాన్వాయ్‌కు ప్రత్యేక రోడ్డు**

ఈ సభా వేదిక వద్దకు ప్రధానమంత్రి 2లో..

## ఇంటింటా శ్యామ్‌కుమార్ ఎన్నికల ప్రచారం

**ప్రజాశక్తి- అమలాపురం (అల్లవరం)**

అల్లవరం మండలం ఓడలరేవు, కోమరిగిరిపట్నం, బెండమురు లంక గ్రామాల్లో అమలాపురం నియోజకవర్గ స్వతంత్ర అసెంబ్లీ అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు కలిసి తమకు ఒక్క అవకాశం ఇచ్చి విజల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు. ఈ సందర్భంగా శ్యామ్ కుమార్ మాట్లాడుతూ తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి, డ్రయినేజీ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో జగ్గారావు, ఇంటూపల్లి నాగబాబు, బుడ్డిగశ్రీను, శివగంగశ్రీను, నాగపు రాంబాబు, జాంగాబుజ్జి, గుత్తులకష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

## స్వతంత్ర అభ్యర్థి రేవతి ప్రచారం

**కాట్రేనికోన:** ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి అంగాడి రేవతి ఆదివారం కాట్రేనికోన మండల పరిధిలోని బలుసుతిప్ప, కుండలేశ్వరం, నడవపల్లి, గొల్లగరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ తాను ఈ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నానని, తనను గెలిపిస్తే విద్య, వైద్యం పేదప్రజలకు పూర్తి ఉచితంగా అందచేస్తానాని రేవతి అన్నారు. తనకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అంగాడి కాసులయ్య, అంగాడి సత్యవతి, రామకష్ణ, సాయి విష్ణు, నరసింహ, భైరవ, గంగ, లక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.

## పెద్దేవంలో 'బాబు ష్యూరిటీ '

**తాళ్లపూడి:** టిడిపి ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు కుమారుడు ధరణ్, ద్విసభ్య సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి అన్నారు. నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం బిజెపి ఎంపి అభ్యర్థి డి.పురందరేశ్వరీ లను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ ఆదివారం తాళ్లపూడి మండలం పెద్దేవం ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాల తో పాటు కొవ్వూరు నియోజకవర్గ ఎంఎల్ఎ నమూనా బ్యాలెట్ పత్రాలను ఓటర్లకు పంచి పెడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిడిపి పెద్దేవం గ్రామ కమిటీ అధ్యక్షులు కోడి శంకరం, నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇంటింటా టిడిపి, వైసిపి నాయకులు..

**చాగల్లు:** మండలంలో ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, వైసిపి నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తమ పార్టీ అభ్యర్థులకు గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గంటిలో సత్యానందరావు ..

**కొత్తపేట:** కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావుకు గంటి గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వరి కంకులతో తయారు చేసిన గజ మాలను రైతులు వేసి స్వాగతం పలికారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రకటించడంపై సత్యానందరావుకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో సూపర్ సిక్స్ ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని బండారు అన్నారు

## భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థికి మద్దతుగా ..

**రామచంద్రపురం:** భారతచైతన్య యువజన పార్టీ అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్ సతీమణి బర్ల పార్వతీదేవి ఆదివారం విస్తత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని ముచ్చుమిల్లి, కవలవారి సావరం అపార్ట్మెంట్స్, జివికెబిఎం స్కూల్ స్ట్రీట్, లలితా నగర్ ఏరియాల్లో ప్రచారం నిర్వహించారు. అక్కడ ఉన్న సమస్యలు. తెలుసుకున్నారు. చెరకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

హోదా ఇవ్వలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా వస్తుందన్నారు. కాంగ్రెస్ నిబద్ధత, చిత్తశుద్ధిని గుర్తించాలని అన్నారు. కాగా ఫేక్ వీడియోలు, మార్ఫింగ్ వీడియోలు ఎవరు పెట్టినా చర్యలు తీసుకోవాలని శ్రీధర్ బాబు అన్నారు. వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని, చివరకు గాంధీ నెహ్రూలపై కూడా ఇష్టారాజ్యంగా దుష్ప్రచారం సాగిపోతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరంలో అహింసా పద్ధతిలో పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అదే విధానాన్ని అనుసరిస్తోందని, ఒకవేళ ప్రజాస్వామ్యానికి భిన్నంగా కాంగ్రెస్ వ్యవహరించి ఉంటే దేశంలో ప్రతిపక్షాలు ఉండేవా అని ఆయన ప్రశ్నించారు. ఏదైనా నిజం నిలకడ మీద తెలుస్తుందని, ప్రజలు అర్థం చేసుకునే వరకు కాంగ్రెస్ వేచి ఉంటుందని ఆయన చెబుతూ తెలంగాణలో ఎలా అధికారంలోకి వచ్చామో , ఆంధ్రాలో కూడా అలాంటి పరిస్థితులు వస్తాయని ఎదురు చూస్తున్నామన్నారు. దుష్ప్రచారం ఎన్నాళ్ళో సాగదన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్ఎన్.రాజా, రాజమండ్రి సిటీ కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట్, రాజానగరం అభ్యర్థి ఎం.శ్రీనివాసరావు, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, కాటం రవి, కొవ్వూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభ ఏర్పాట్ల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కొత్తగా తీర్చిదిద్దుతున్నారు. హెలిప్యాడ్ దిగిన అనంతరం ఈ నేతలు జాతీయ రహదారి మీదుగా మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమానికి వెళ్లే రోడ్డుకు చేరుకుంటారు. అక్కడ జాతీయ రహదారి డివైడర్‌ను తొలగించారు. అక్కడి నుంచి ఆశ్రమం రోడ్డు మీదుగా వెళ్లి బహిరంగ సభకు చేరుకునేందుకు పొలంలో కొత్త రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ఈ బహిరంగ సభకు వచ్చే ప్రజలకు కొంత అంతరాయం తగ్గించడానికి చర్యలు చేపట్టారు. ఆదివారం నుంచి ఈ బహిరంగ సభా ప్రాంగణమంతా కేంద్ర భద్రతాధికారుల గుప్పెట్లోకి వెళ్ళనుంది. ఇప్పటికే ప్రత్యేక పోలీసు బలగాలు ఈ ప్రాంతంలో మోహరించాయి. సమావేదిక వద్ద కుర్చీలు దగ్గర్నుంచి అన్నిటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రూపొందించిన స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటన సాగే మార్గంలో ప్రత్యేక పాశుధ్య చర్యలు చేపట్టారు. జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు 200 మంది కార్మికులతో రెండు రోజులుగా పారిశుధ్య చర్యలు చేపట్టారు.వలు గ్రామ పంచాయతీల నుండి ఈ కార్యక్రమానికి పారిశుధ్య కార్మికులను నియమించారు.

## ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్

**ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి**

ప్రధాని నరేంద్ర మోడి రాక నేపథ్యంలో సోమవారం రాజమహేంద్రవరం పట్టణ మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు మరియు ఇతర రాష్ట్ర, జిల్లాల నుంచి వచ్చే, పోయే వాహనాలకు జిల్లా పోలీస్ అధికారులు ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలు విధించారు. వివరాలను జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదివారం తెలిపారు. విజయవాడ నుంచి విశాఖ వైపు వెళ్లే వాహనాలకు.1) గుండుగొలను వైపుగా వచ్చే వాహనాలు నల్లజర్ల- దేవరపల్లి- గామన్ బ్రిడ్జ్ మీదుగా విశాఖ వెళ్లాలి. 2) తాడేపల్లిగూడెం వైపుగా వచ్చే వాహనాలు నల్లజర్ల- దేవరపల్లి- గామన్ బ్రిడ్జ్ మీదుగా విశాఖపట్నం వెళ్లాలి. 3) జొన్నాడ వైపుగా వచ్చే వాహనాలు మండపేట-రామచంద్రపురం- కాకినాడ- కత్తిపూడి మీదుగా వెళ్లాలి. విశాఖపట్నం వైపు నుంచి విజయవాడ వెళ్లే వాహనాలకు.1) కత్తిపూడి వైపుగా వచ్చే వాహనాలు పిఠాపురం- కాకినాడ- రామచంద్రపురం- జొన్నాడ మీదగా విజయవాడ వెళ్లాలి. 2) జగ్గంపేట మీదగా వెళ్లే వాహనాలు సామర్లకోట- కాకినాడ- రామచంద్రపురం- జొన్నాడ మీదగా విజయవాడ వెళ్లాలి. జిల్లా పరిసర ప్రాంతాల్లో వేమగిరి మీదుగా వచ్చి వెళ్లే వాహనాలకు. 1) జిరో పాయింట్- గామన్ బ్రిడ్జ్- దేవరపల్లి మీదుగా విజయవాడ వెళ్లాలి.2) జిరో పాయింట్- గామన్ బ్రిడ్జ్- కొవ్వూరు- విజ్జేశ్వరం- పెరవలి- రావులపాలెం మీదగా వెళ్లాలి. 3) రాజానగరం- ద్వారపూడి- మండపేట- ఆలమూరు- జొన్నాడ- రావుల పాలెం మీదగా వెళ్లాలి. 4) వేమగిరి- ధవలేశ్వరం- ఐ.ఎల్.టి.డి జంక్షన్- కోటిపల్లి బస్టాండ్ మీదుగా వెళ్లాలి. 5) వేమగిరి- కేశవరం- ద్వారపూడి- మండపేట- రామచంద్రపురం మీదుగా కాకినాడ వెళ్లాలి.6) పెరవలి జంక్షన్ -సమిశ్ర గూడెం- విజ్జేశ్వరం- కొవ్వూరు- గామన్ బ్రిడ్జి మీద వెళ్లాలి. మీటింగ్ కి వచ్చు వాహనాల పార్కింగ్ ప్రదేశాల వివరాలు: 1) రాజమండ్రి టౌన్ వైపు నుంచి మీటింగ్ ప్లేస్ కు వచ్చే బస్సులకు పార్కింగ్ 4(బి) అనగా మంతెన ఆశ్రమం వద్ద, కార్లు, ఆటోలు మరియు బైకులకు పార్కింగ్ 4(డి) పార్కింగ్ 6, పార్కింగ్ 7 మరియు పార్కింగ్ 8 వద్ద ఏర్పాటు చేశారు. 2) రావులపాలెం వైపు నుంచి మీటింగ్ ప్లేస్ కు వచ్చే బస్సులకు పార్కింగ్ 3 వద్ద, కార్లు, ఆటోలు మరియు బైకులకు పార్కింగ్ 1 మరియు పార్కింగ్ 3 వద్ద ఏర్పాటు చేశారు. 3) వి.వి.ఐ.పి పాసులు ఉన్న వాహనాలకు పార్కింగ్ 4(ఏ) వద్ద ఏర్పాటు చేశారు. 4) డయాస్ పాస్ ఉన్న లీడర్స్ యొక్క వాహనాలు మీటింగ్ ప్లేస్ వద్ద వారిని దింపి వేమగిరి సెంటర్ దగ్గరలో గల విందు రెస్టారెంట్ వద్ద పార్కింగ్ 2లో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ధవలేశ్వరం ఇండస్ట్రియల్ కాలనీ మరియు వేమగిరి జంక్షన్ నుండి పార్కింగ్ 5( క్వారీ కెనాల్ రోడ్డు వద్ద గల పివిఆర్ ఎస్టేట్ వద్దకు) వాహనములు డైవర్ట్ చేసుకోవాలి.

## పలివెలను గాంధీ సందర్శించి 95 ఏళ్లు

**ప్రజాశక్తి-కొత్తపేట**

మహాత్మా గాంధీ మే 5వ తేదీ 1929న పలివెల గ్రామాన్ని సందర్శించి గొప్ప బహిరంగ సభలో ప్రసంగించి ఆదివారానికి 95 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా గాంధీ అధ్యయన సంస్థ వాసవి సేవా సంస్థల వారి ఆధ్వర్యంలో దుళ్ల వెంకటేశ్వర్లు, కంకటాల శ్రీరామమూర్తి తదితరులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ లర్పించారు అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన పరుగు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పెంటపాటి నాగేశ్వరరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, గొల్లపూడి నరసింహమూర్తి, గోకవరపు త్రిమూర్తులు, ఎం.వెంకటరత్నం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గాంధీ సభ స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## జిల్లాకు చేరుకున్న కేంద్ర బలగాలు

**ప్రజాశక్తి-అమలాపురం**

సార్వత్రిక ఎన్నికలు బందోబస్తు నిమిత్తం భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి గతంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు నాలుగు సిఐఎస్ఎఫ్ కేంద్ర బలగాలకు తో పాటు రాజస్థాన్ నుంచి 5 కంపెనీల కేంద్ర బలగాలు ఆదివారం జిల్లాకు చేరుకున్నాయి. జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఇప్పుడు ఉన్న బలగాలకు అదనంగా మరికొన్ని కేంద్ర బలగాలు ఎన్నికల విధులు నిర్వహించేందుకు జిల్లాకు రానున్నాయని ఎస్పీ కార్యాలయం తెలిపింది.

## మండుతున్న ఎండలు

**ప్రజాశక్తి-గోపాలపురం**

రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతకు ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. మండుతున్న ఎండలకు గోపాలపురంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఎండలకు వడగాల్పులు తోడవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంటి నుండి బయటకు రావాలంటే ప్రజల బెంబలెత్తిపోతున్నారు. ఉదయం 9 నుంచిఉష్ణోగ్రత తీవ్రత అత్యధికంగా నమోదవడంతో అత్యవసర పనులకు వెళ్లేవారు ఉదయాన్నే వెళ్లి తిరిగి 11 గంటలకే ఇంటికి చేరుతున్నారు. దీంతో రోడ్లన్నీ నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. వ్యాపారస్తులు సైతం కస్టమర్లు రాకపోవడంతో షాపులు సైతం మూతలు వేసి ఇంటికి చేరుకుంటున్నారు. పలు రోజుల నుండి గోపాలపురం మండలంలో 40 నుంచి 45 డిగ్రీల కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

## పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ముచ్చుమిల్లి రోడ్, శ్రీ బిల్డింగ్, డో.నెం. 19-11-31 చెందిన పోలిశెట్టి చంద్రశేఖర్, తండ్రి: సుబ్బారావు పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. s7079619. ది. 18-04-2024వ తేదీన రామచంద్రపురం సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్తున్న సమయంలో మార్గ మధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

**పోలిశెట్టి చంద్రశేఖర్**
**తండ్రి: సుబ్బారావు, డో.నెం. 19-11-31**
**శ్రీ బిల్డింగ్, ముచ్చుమిల్లి రోడ్,**
**రామచంద్రపురం, రామచంద్రపురం మండలం**
**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా**
**సెల్: 9848210601**

## In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram

### TENDER NOTICE

Dried out trees in seven numbers are going to be placed in public auction in the premises of Principal District Judges Bungalow, Vidyanagar, Rajamahendravaram on 12-05-2024 at 10.00 a.m., mentioned in detailed below.

| Sl.No. | Description of the item | Quantity |
|---|---|---|
| 1 | Dried out Teak trees | 5 |
| 2 | Dried out Dhiresanam trees | 2 |

***Note:***

1. The auction procedure will be commenced at sharp 10.00 a.m. on 12-05-2024 at Principal District Judge's Bungalow. The intended participants can verify the trees from 9.30 a.m. on the same day before conducting auction.
2. The auction purchasers has to cut the trees at his own expenses including transport charges and to submit PAN number and Aadhar Number at the premises of the Auction.
3. The Auction purchaser has to pay the amount in time to enable this court to remit the same to the Government account.
4. All the rights are reserved with the Hon'ble Principal District Judge, Rajamahendravaram regarding auction procedure in all aspects.

*Sd/-* **PRINCIPAL DISTRICT JUDGE**

## CHANGE OF NAME

**I, BURUGUPALLI VASANTHA, D/o SRINIVAS,** Female, Age 28 years, R/o Door No. 1-369, Ashok Nagar, Chagallu, East Godavari District, AP. My name was mentioned in my husband **HAREESH MADDIPATI's Passport Z6911192** as **VASANTHA MADDIPATI** instead of **BURUGUPALLI VASANTHA.** Through this news paper post I am requesting the kindest passport authorities to consider the changing request of my name to be printed on his passport as **BURUGUPALLI VASANTHA** as I needed to keeping the name same as **BURUGUPALLI VASANTHA** due to the purpose of finding career placement and to utilize my educational documents without hassle free.

**మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

*(మైనరు అయిన తోట కార్తీక్ సుశాంత్, వయస్సు 14 సం॥ కొరకు)*

**G.O.P. No. 21/2024**

*Between:*

తోట ఉమామహేశ్వరి, W/o. (లేటు) తిరుమల వెంకటేశ్వరరావు, వయస్సు 46 సం॥లు, డో.నెం. 45-1-24, రాజమహేంద్రవరం. **-పిటీషనరు**

AND

Nil **-రెస్పాండెంటు**

*To:*

The General Public

పై నంబరు గార్డియన్ O.P. గ్రంథం నందు చనిపోయిన తోట తిరుమల వెంకటేశ్వరరావు గారి (ఏకైక సంతానం) కుమార్తు తోట కార్తీక్ సుశాంత్, రాజమండ్రి మైనరు అయినందున పిటీషనరు 1 నేచురల్ గార్డియన్ తల్లి అయిన తోట ఉమామహేశ్వరి గారిని గార్డియన్‌గా నియమించమని మైనరు అభివృద్ధి మరియు చదువు కొరకు ఈక్రింది షెడ్యూల్ ఆస్తిని విక్రయించుటకు అనుమతి కోరుచూ దాఖలు చేసిన అందుకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-5-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తమ అభ్యంతరములు తెలుపవలెనని యావన్మందికి తెలియజేయడమైనది.

**మైనరు ఆస్తి వివరములు**

***Item No-1:*** North-East corner in an extent of 136.28 vacant site within the following boundaries:

**EAST:** Land belongs to Boppana Bulli Raju - 59'-6". **SOUTH:** Part of site leave under Road widening and B-Schedule Property - 22'-9". **WEST:** land in an extent of 100 sq.yards belongs to Challamalla Maheswara Rao and Item No.2 site - 47'-9". **NORTH:** Land belongs to Boddeti Gannemma - 23'-0".

*Within the above boundaries an extent of 136.28 sq.yards (113.94 sq.meters).*

***Item No-2:*** Triangle site in an extent of 17.58 vacant site within the following boundaries:

**EAST:** Item No.1 - 12'-8". **SOUTH:** Land in an extent of 100 sq.yards belongs to Challamalla Maheswara Rao - 25'-0". **WEST:** Triangle. **NORTH:** Land belongs to Boddeti Gannemma - 25'0".

*Within the above boundaries an extent of 17.58 sq.yards (14.69 sq.meters)*

*1/2 share of property in above two items an extent of 153.86 (128.64 sq.meters) with all path ways, water sources and all easementary rights.*

*(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)*

**పులగం రామలింగారెడ్డి**
M.B.A., LLB
అడ్వకేట్, ఎ.వి.ఎ.రోడ్
రాజమండ్రి
03-5-2024

రాజమండ్రి
సెల్:9848288889

# 37వ డివిజన్‌లో వనమాడి ప్రచారం

ప్రజాశక్తి – కాకినాడ

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి, సంపద సృష్టించి పేదలకు అందించే కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని టిడిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం నగరంలోని 37వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్, శాండ్, వైన్, మైన్ లాంటి విధానాలతో రాష్ట్రాన్ని ప్రజల సంపదను జగన్ రెడ్డి దోచుకోగా, జగన్ రెడ్డి బినామీ ద్వారంపూడి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రకృతి వనరులను కొల్లగొడుతూ వేల కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ప్రజల సంపదను పెంచి ప్రజలకు అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందించే ఏకైక నాయకుడు చంద్రబాబు అని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకంతో డిఎస్‌సి నిర్వహించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని అన్నారు. తొలి వంద రోజుల్లోనే గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపి యువతను రక్షించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

మహిళలకు టిడిపి, జనసేన మేనిఫెస్టోను అందచేస్తున్న వనమాడి

నియోజకవర్గంలో నెలకున్న ప్రతి సమస్యనీ పరిష్కరించి సామాన్యులకు అండగా నిలుచి నియోజకవర్గంలో భూ కబ్జాలు అరికట్టి, తాగు సాగునీటి సమస్యలు పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మల్లాడి గంగాధరం, మల్లాడి నూకేష్, ఎస్‌కె.రహీమ్, బలసాడి శ్రీను, పాలెపు ధర్మారావు, మల్లాడి నాగరాజు, సంగిశెట్టి అశోక్, యాళ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి – కాకినాడ

కాకినాడ సిటీ నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియ ఆదివారం సజావుగా పూర్తయింది. 86 ఏళ్ల వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆదివారం ఇంటి వద్దకే ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియ క్రింద కాకినాడ సిటీ నియోజకవర్గంలో 43 మందిని గుర్తించారు. వీరిలో ఆదివారం 42 మంది హోం ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకున్నారు. ఒకరు మాత్రం ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడంతో హోం ఓటింగ్ లో పాల్గొన లేకపోయారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎఆర్ఒ చల్లన దొర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌లో పాల్గొన్న వృద్ధురాలు

# చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి – గండేపల్లి

మండలంలోని మల్లేపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి మహిళ మెడలో బంగారపు తాడు చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన కుసి వెంకటలక్ష్మి శనివారం రాత్రి ఇంటి కింద పోర్షన్‌లో వెంకటలక్ష్మి, భర్త ఇద్దరూ నిద్రించారు. ఆ సమయంలో మెడలో ఉన్న రెండు కోసుల బంగారు తాడును తలగడ కింద పెట్టుకుని నిద్రిస్తూ ఉండగా అర్ధరాత్రి సమయంలో అలికిడి రావడంతో లేచి తలగడ కింద పెట్టుకున్న బంగారు తాడును చూసుకునేసరికి లేదు. దీంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KOTHAPALLI BHASKARA RAMAM**
S/o. Venkata Ramam, D.No. 1-6, Sivalayam Street, Kapavaram Village, Korukonda Mandal, E.G.Dist., A.P.
Name of the Political Party : **RASHTRIYA PRAJA CONGRESS (SECULAR)**
Name of the Election : **General Assembly Elections - 2024**
Name of Constituency : **49 – RAJANAGARAM CONSTITUENCY**

I **KOTHAPALLI BHASKARA RAMAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | SC, ST Special Court, Rajamahendravaram | Cr. No. 34/2015 of Korukonda P.S. | Under Investigation | U/s. 420 SC, ST 10 & 11<br>S.C.No. 186/2016 SC, ST Special Court |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NOT APPLICABLE | | | |

# పొన్నాడ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి – తాళ్లరేవు

మండలంలోని పలు గ్రామాల్లో వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం గాడిమొగ, గోపాలపురం, బాబా నగర్, పెదవలసల, లక్ష్మీపతిపురం, చినవలసల, తిమ్మరాజపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చమురు కంపెనీల నుంచి గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రత్యేక దృష్టి సారించి కృషి చేశానని అన్నారు. మత్స్యకారులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం సిఎం జగన్ సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందని తెలిపారు. పరిహారం విషయంలో ప్రతిపక్షాలు లేనిపోని ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాలకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ అభ్యర్థి సతీమణి ప్రచారం

ప్రజాశక్తి – పెదపూడి

వైసిపి అనపర్తి నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం సంపర గ్రామంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు. పథకాలు అమలు కావాలంటే ఎంఎల్ఎ అభ్యర్థి సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో నాయకులు అద్దంకి ముక్తేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## Format C-I

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **DONGA SATYA RAM**
S/o. CHANDRA RAO, D.NO. 3, PERURUVILLAGE, ALLAVRAM MANDAL. Dr. B.R Ambedkar Konaseema District
Name of political party: **INDEPENDENT**
Name of Election : **Legislative Assembly, Andhra Pradesh**
Name of Constituency: **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DONGA SATYA RAM** a candidate for the above mentioned election, Declare for Public information the following details about criminal antecedents.

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of Count | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of fence(s) |
|---|---|---|---|---|
| 1 | Judicial First Class Magistrate Court, Amalapuram | **Cr. No. 514/2023** | Pending | 304-11 IPC,180,181 MV ACT, I am Alleged as the owner of an accident vehicle. |
| 2 | Judicial First Class Magistrate Court, Razole | **Cr. No. 260/2022** | Pending | 8 (C) RAW 20 (b) (II) (C) of NDPS ACT. 1985, Allegation of custody of Ganja. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |
| Nil | Nil | Nil | Nil |
| Nil | Nil | Nil | Nil |

*This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll. In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.*

Sd/- **DONGA SATYA RAM**
Contesting Candidate of INDEPENDENT
for 43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

## FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

***Declaration about criminal cases:***

(As per the Judgment dt. 25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others Vs Union of India and another)

Name and address of candidate : **BUGATHA BANGAR RAO**
S/o. Vasantayya, D.no. 6-150, Lingamparthi Village, Yeleswaram Mandal, Kakinada District, AP - 533429
Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST-LENINIST) (LIBERATION)**
*(Independent Candidate should write "Independent" here)*
Name of the Election : **GENERAL ELECTIONS-2024**
*Name of the Constituency : **06-KAKINADA PARLIAMENT CONSTITUENCY**

I, **BUGATHA BANGAR RAO,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases

| Sl. No | Name of Court | Case No. and Status of Case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|
| 1 | JFCM-Tuni | CC No. 5/2018 | 143, 341, 353, 188, 149, IPC |
| 2 | JFCM - Prathipadu | PRC No. 12/2022 | 147, 148, 448, 307, 324, 427 R/w 149 IPC Sec (A) prevention of Cruelty of to animal Act 1960 |
| 3 | JFCM - Tuni | CR No. 378/2020 | 341, 307, 452, 427, 436, 354, 353, 323, 188, 147, 148, R/w 149 IPC |

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

| Sl. No | Name of Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed | MAXIMUM PUNISHMENT IMPOSED |
|---|---|---|---|
| 1 | Not Applicable | Not Applicable | Not Applicable |

In the case of election to council of States or election to legislative council by MPs, mention the election concerned in place of name of constituency.

Sd/- **BUGATHA BANGAR RAO**

# జిల్లాలో ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్

కొత్తపేటలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటున్న ఉద్యోగులు

**సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైంది. వివరాలు ఇవి..**

ప్రజాశక్తి-యంత్రాంగం

**ముమ్మిడివరం:** ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే ప్రక్రియ జిల్లా లోని అయా నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ ప్రధాన కేంద్రమైన ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాటశాల లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో తొలి రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు బారులుతీరారు. నియోజక వర్గానికి సంబంధించి 1531 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు ను వినియోగించుకోవలసి ఉండగా తొలి రోజు 656 (42.84 శాతం) మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. 6,7 తేదీలలో కూడా ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటు వినియోగించుకోవచ్చునని, అప్పటికి ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ ఓటును వేయకపోతే, 8న ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటును సద్వినియోగం చేసుకోవచ్చునని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

**కొత్తపేట:** నియోజకవర్గం కొత్తపేట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ లో పాల్గొంటున్నారు. ఎన్నికల అధికారి ఆర్ఓ జివివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పకడ్బందీగా ప్రశాంతంగా ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 1993 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా సాయంత్రం 6 గంటల వరకు 848 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అని ఆర్వో తెలిపారు.

**రామచంద్రపురం :** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. రామచంద్రపురం నియోజకవర్గం సంబంధించి వి ఎస్ ఎం కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 1368 మంది పోస్టల్ బ్యాలెట్ లో ఓటు వేయాల్సి ఉండగా సాయంత్రం 6 గంటలకు 1020 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇది 74.56 శాతంగా నమోదయిందని రామచంద్రపురం ఎన్నికల అధికారి సుధాసాగర్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. **కడియం** మండపేట నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు మండపేట డిగ్రీ కళాశాల్లో ఆదివారం బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఇక్కడకు విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఎన్నికల సంఘం అధికారులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును ఉయోగించు కున్నారు. సోమ, మంగళ కూడా ఈ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.

ముమ్మిడివరంలో పోస్టల్ బ్యాలెట్‌లో పాల్గొన్న ఉద్యోగులు

## విస్తృతంగా మంత్రి వనిత ప్రచారం

ప్రజాశక్తి- దేవరపల్లి

మండలంలోని కృష్ణం పాలెం, ధుమంతుని గూడెం, కొత్తగూడెం, రామన్నాపాలెం, అచ్చియ్యపాలెం, బుచ్చయ్య పాలెం గ్రామాల్లో గోపాలపురం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి, రాష్ట్ర హోమ్ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేవరపల్లి లో ఎంపిపి కెవికె.దుర్గారావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో మంత్రి వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార ర్యాలీలో భాగంగా జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టి వాటిని లబ్దిదారుల ఇంటికే జగనన్న అందజేశారన్నారు .దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి పాలను ఇంటి వద్దకే తీసుకొచ్చారని కొనియాడారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎప్పుడైనా సంక్షేమ పథకాలను ఇంటికి అందించారా అని ప్రశ్నించారు నేడు జగనన్న సియ్యాక్ట అవినీతి రహిత పాలన అందించామని జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు ఇంటికే అందుతాయనానరు. ప్రజలు విజ్ఞతతో మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్న ను మళ్ళీ సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవరపల్లి మండల వైసిపి నాయకులు, గోపాలపురం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గజ్జరంలో తలారి కుమార్తె ..

**తాళ్లపూడి :** కొవ్వూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి తలారి వెంకట్రావు కుమార్తె షాలిని ఆదివారం వైసిపి అభ్యర్థుల విజయాన్ని కోరుతూ మండలంలోని గజ్జరం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు రాష్ట్రంలో మరింత కాలం కొనసాగాలంటే అది జగనన్న ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో షాలిని వెంట గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, ఎంపిటిసి సభ్యులు జి.చిన్నబ్బులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లవరంలో తోట రామ్‌జీ..

**గోకవరం :** ఎన్నికల ప్రచారంలో భాగంగా గోకవరం మండలంలోని మల్లవరం గ్రామంలో తోట నరసింహం తనయుడు తోట శ్రీరాంజీ, గ్రామ నాయకులు, గోకవరం మండల వైసిపి నాయకులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసిన సిఎం జగన్‌కు ప్రజలు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ఇంటింటి ప్రచారం

**గోకవరం :** రంపఎర్రంపాలెంలో వైసిపి నాయకులు ఆదివానం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగ్గంపేట శాసనసభ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట నరసింహాన్ని, కాకినాడ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న చలమలశెట్టి సునీల్‌కు తమ ఓట్లు వెయ్యాలిసిందిగా ఓటర్లను వైసిపి నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, పంచా యతీ వార్డు మెంబర్లు, స్కూల్ కమిటీ చైర్మన్లు, గహసారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలని బైక్ ర్యాలీ

**తాళ్లపూడి:** కూటమి అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ఆదివారం తాళ్లపూడి, వేగేశ్వరపురం, ప్రక్కిలంక, పైడిమెట్ట గ్రామాల్లో కూటమి పార్టీలు(టిడిపి, జనసేన, బిజెపి) సంయుక్తంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, నాయకులు కైగాల శ్రీను మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపన జరిగి అభివృద్ధితోపాటు నిరుద్యోగ సమస్య నిర్మూలన జరగాలంటే అది టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ బైక్ ర్యాలీలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలో చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

## పాల్గొన్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నియోజకవర్గంలో ధవళేశ్వరం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలేపల్లి. మురళీధర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను కోరారు. విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సిపిఎం నాయకులు కర్రి.రామకృష్ణ ఇతర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ధవళేశ్వరంలో ప్రచారం చేస్తున్న మురళీధర్, సిపిఎం నాయకులు

# 'విప్పర్తి'పై స్థాయిని మరిచి హైపర్ ఆది వ్యాఖ్యలు

## విప్పర్తి వేణుగోపాల్ తనయుడు బాబీ

ప్రజాశక్తి-మామిడికుదురు

పి.గన్నవరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్‌ను విమర్శించే స్థాయి హస్యనటుడు హైపర్ ఆది లేదని, స్థాయిని మరిచి హైపర్ ఆది వ్యాఖ్యలు చేశారని వేణుగోపాల్ తనయుడు నియోజకవర్గ జెఎసి మరియు బూత్ కమిటీ ఇన్‌చార్జ్ విప్పర్తి రామ్మోహనరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైపర్ ఆది వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్‌పి ఛైర్మన్‌గా విప్పర్తి వేణుగోపాల్ పి.గన్నవరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి హైపర్ ఆదికి తెలియదని విప్పర్తి బాబి అన్నారు. అయినవిల్లి మండలంలో కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి తరపున చేసిన ప్రచారంలో హైపర్ ఆది పాల్గొని కూటమి నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటలు విని పి.గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్‌పై నిందలు వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విప్పర్తి వేణుగోపాల్ జెడ్‌పి ఛైర్మన్‌గా నియోజకవర్గాన్ని రూ.8.50 కోట్లతో అభివృద్ధి చేశారన్నారు. మా అభివృద్ధిని విస్మరించి రూ.లక్షలు ప్యాకేజీ తీసుకుని ప్రచారంలో లేనిపోని నిందలు వేస్తే సహించేది లేదన్నారు. మీకు ఏమైనా అభివృద్ధి పై ఆధారాలు కావాలంటే నాతో మాట్లడాలని విప్పర్తి బాబి సవాల్ విసిరారు.ప్రచారంలో ప్రజల ఆదరణ ను చూసి గెలుపు మాదే నని బాబి ధీమా వ్యక్తం చేశారు.

విప్పర్తి రామ్మోహనరావు (బాబి)

# గ్రామాల్లో 'విప్పర్తి' కుటుంబం ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదవట్నం,పెదవట్నంలంక గ్రామాల్లో పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ కు మద్దతుగా ఆయన సతీమణి అంజలి, కోడలు అమీమారోజ్ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల మేనిఫెస్టో పత్రాలు ప్రజలకు అందించి మీ ఇంటి ఆడపడుచు గా ఎమ్మెల్యే అభ్యర్థి నా భర్తను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ ఎన్నికల ప్రచారం లో నగరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మల సత్యామణి, వాలంటీర్లు, కార్యకర్తలు, నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు.

పెదపట్నంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న విప్పర్తి సతీమణి

## టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం వేమగిరి గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి నేత డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, పలువురు టిడిపిలో చేరారు. ఆదివారం కూటమి బలపరిచిన రూరల్ నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సమక్షంలో కడియం కార్యాలయంలో వెంకటాచలం టిడిపి కండువా కప్పుకున్నారు. రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా కు అత్యంత సన్నిహితుడైన వెంకటాచలం మండలంలో వైసిపి కీలక నేతగా ఉన్నారు. ఈయనతో పాటుగా దళితనేత, వేమగిరి మాజీ సర్పంచ్ అయిన మాకే భూషణం, అలాగే వేమగిరి మాజీ ఎంపిటిసి సభ్యురాలు కుంచె శశిరేఖ కూడా టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో దుర్గేష్‌కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-పెరవలి

కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్‌కు మద్దతుగా ఆయన తనయుడు డాక్టర్ కృష్ణ తేజ , అల్లుడు ఈలి సత్యేంద్ర మండలం నల్లకువారిపాలెం కాపవరం గ్రామాల్లో ఆదివారం గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుర్గేష్ గెలుపు కోసం ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మ్యానిఫెస్టోలో మహిళలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. ఆయా గ్రామాల్లో. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఆర్‌టిసి ప్రయాణం, ప్రతి తల్లికి ఒక్కొక్క విద్యార్థికి రూ.15వేలు అమ్మకు వందనం, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 భృతి తదితర సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేయాలని అన్నారు. మ్యానిఫెస్టో హామీలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమం లో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జోరుగా పంతం నానాజీ రోడ్ షో

ప్రజాశక్తి – కరప, కాకినాడ రూరల్

వైసిపి అసమర్థ పాలనతో కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, ఐదేళ్ల వైసిపి అరాచకులకు ముగింపు పలికి, కూటమి బలాన్ని చాటి చెబుదామని జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ పిలుపునిచ్చారు. ఆదివారం కాకినాడ రూరల్ రేపూరు గ్రామం నుంచి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోడ్డు షోకొవ్వాడ, గంగనాపల్లి గ్రామాల్లో జోరుగా సాగింది. కార్యకర్తలు, నాయకులు అభిమానాన్ని చాటుతూ ఆయన్ను గజమాలతో సత్కరించారు. రోడ్ షోతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ కన్నబాబుకు పరిశ్రమల్లో వాటాలు దండుకోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం చేత కాదన్నారు. ఐదేళ్లలో క్షేత్రస్థాయి పర్యటన లేదని, కనీస మౌలిక సదుపాయాలు లేక రూరల్ ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కారణంగా ప్రధాన ఎజెండాగా మౌలిక సదుపాయాలు, యువతకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ త్యాగాల ఫలితమే కూటమిని, ఈ కూటమి బలంతో వైసిపిని అంతం చేయాలన్నారు. జగన్ రాక్షస పాలనను అంతం చేయడానికి ఓటు అనే ఆయుధాన్ని ధరించి, రాష్ట్రానికి విముక్తి కల్పించాలన్నారు. గుమ్మడి మేనిఫెస్టోతో ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, యువతీ, యువకులు పెద్ద ఎత్తున మహిళలు జనసేన పార్టీలోనికి చేరడం శుభసూచికమన్నారు.కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు ఆరో నెంబర్ గల గాజు గ్లాస్‌కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తున్న జనసేన అభ్యర్థి పంతం నానాజీ

### జనసేనలో పలువురి చేరిక

పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి కాకినాడ రూరల్‌లో జనసేన పార్టీలోనికి వేలాదిగా తరలివస్తున్నారని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. నేమాం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు రేవు రాజు ఆధ్వర్యంలో పలువురు వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు.కాకినాడ రూరల్ 3వ డివిజన్ శెట్టిబలిజ పేట ప్రాంతానికి చెందిన వైసిపి నాయకుడు కట్ట సత్తిబాబు నాయకత్వంలో పలువురు వైసిపికి రాజీనామాలు చేసి పంతం నానాజీ స్వగృహంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి పంతం నానాజీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎంపిపిని అభినందిస్తున్న చిక్కాల, దాట్ల

## టిడిపిలో ఎంపిపి సునీత చేరిక

ప్రజాశక్తి – తాళ్లరేవు

ముమ్మిడివరం నియోజకర్గంలో వైసిపికి గట్టి షాక్ తగిలింది. గత కొద్ది రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న ఎంపిపి రాయుడు సునీత, ఆమె భర్త రాయుడు గంగాధర్ వైసిపికి రాజీనామా చేశారు. మండలంలోని పటవల పంచాయితీ కొత్తూరు మహాలక్ష్మి ఆలయం వద్ద ఆదివారం మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, ముమ్మిడివరం ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు సమక్షంలో వారు టిడిపిలలో చేరారు. వీరికి టిడిపి నాయకులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిపి సునీత, గంగాధర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పార్టీలో ఉండి ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్ వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని అన్నారు. తమకు ఎదురైన ఇబ్బందులను పలు దఫాలుగా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామని, మీడియా ముఖంగా తమ ఇబ్బందులను వెల్లడించామని తెలిపారు. అయితే పార్టీ అధిష్టానం ఏమాత్రం పట్టించుకోకపోవడంతో వైసిపికి రాజీనామా చేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. అనంతరం పట్టవల పంచాయతీలో వారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మందాల గంగ సూర్యనారాయణ, టిడిపి నాయకులు జక్కల ప్రసాద్‌బాబు, మోర్త భైరవమూర్తి, వెంటపల్లి చంద్రమౌళి, జి.వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా చినరాజప్ప ప్రచారం

ప్రజాశక్తి – పెద్దాపురం

మండలంలోని వడ్డమూరు గ్రామంలో టిడిపి పెద్దాపురం నియోజక వర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని అన్నారు. జగన్ పాలనతో 20 ఏళ్ల వెనక్కుపోయిన రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే చంద్రబాబు నాయుడు వంటి అనుభవశీల ముఖ్యమంత్రి కావటం ద్వారానే సాధ్యమన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు యువతకు ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విత్తనాల వెంకట రమణ, టిడిపి నాయకులు పాలచర్ల బుజ్జి, ప్రసాద్, బోస్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోడ్డు షోలో మాట్లాడుతున్న చినరాజప్ప

## కుటుంబంతో దొరబాబు ప్రచారం

ప్రజాశక్తి – సామర్లకోట

రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగించిన వైసిపికి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు కోరారు. ఆదివారం మండలంలోని జి.కొత్తూరు, జి.మేడపాడు గ్రామాల్లో దొరబాబుతోపాటు ఆయన సతీమణి చంద్రకళ, కుమార్తె సార్విక ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని సమస్యలు ఎదురైనా సంక్షేమ పాలనను సిఎం జగన్మోహన్ రెడ్డి అందించారని అన్నారు. సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరంపూడి రంగ గోలి బాపిరాజు, నిడదవోలు సురేష్, ఇరుసుమళ్ళ సాయి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

దొరబాబు దంపతులను సత్కరిస్తున్న స్థానికులు

ప్రజా మేనిఫెస్టోను విడుదల చేస్తున్న నిర్వాహకులు

## ప్రజా మేనిఫెస్టో ఆవిష్కరణ

ప్రజాశక్తి – పెద్దాపురం

మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం ఆధ్వర్యంలో పెద్దాపురం నియోజక వర్గానికి సంబంధించిన సమస్యల పరిష్కారం, అభివృద్ధికి చేపట్టవలసిన పనులు తదితర అంశాలపై రూపొందించిన ప్రజా మేనిఫెస్టోను ఆవిష్కరించారు. స్థానిక లెక్చరర్స్ కాలనీలోని రోటరీ బ్లడ్ బ్యాంకు సెమినార్ హాలులో ఈ మేనిఫెస్టో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారం, అభివృద్ధికి సంబంధించి సామాన్య ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, సూచనలు పొందుపరిచి ఈ మేనిఫెస్టో రూపొందించామన్నారు. ఈ మేని ఫెస్టోను పోటీలో ఉన్న కాకినాడ పార్ల మెంట్ అభ్యర్థులకు, పెద్దాపురం నియోజకవర్గ పోటీలో ఉన్న ఎంఎల్ఎ అభ్యర్థులకు అందజ ేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోషుల కృష్ణబాబు, ఎంఆర్ కళాశాల విశ్రాంత అధ్యా పకులు ముస్తఫా, కెఎస్ఆర్‌కె.చౌదరి, నూతలపాటి అప్పలకొండ, కోరుకొండ ప్రశాంత్, భుజంగరావు, అల్లాడ జగదీష్, చింతల సత్యనారాయణ పాల్గొన్నారు.

## బిసిల ఆత్మీయ సదస్సులో సునీల్

ప్రజాశక్తి – కాకినాడ

రాష్ట్రంలో బిసిల అభివృద్ధి వైసిపి పాలనలోనే సాధ్యమని వైసిపి కాకినాడ పార్ల మెంటు నియోజకవర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన బిసిల ఆత్మీయ సమావేశంలో వైసిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ జగన్ బిసిలను ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. బిసిలను గత ప్రభుత్వం ఓటు బ్యాంకుగా చూసిందని, కానీ వైసిపి 139 కులాలను గుర్తించి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని తెలిపారు. 139 బిసి కులాలను గుర్తించడంతోపాటు వారిని చైతన్యవంతులు చేసే దిశగా ప్రభుత్వం ఓ కార్యచరణతో ముందుకు వెళ్లతుందని తెలిపారు. ఈ ప్రభుత్వం బిసిల ప్రభుత్వమని స్పష్టం చేశారు. బిసిలను వంచించి వారిని ఓటు బ్యాంకు చూసి రాజకీయ లబ్ధిపొందిన ఏకైక పార్టీ టిడిపి మాత్రమేనని అన్నారు. బిసిలంతా వైసిపి పక్షాన ఉన్నారని, మరోసారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. సమావేశంలో నాయ కుడు గుబ్బల తులసీకుమార్, బిసి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బిసిల ఆత్మీయ సమావేశంలోమాట్లాడుతున్న సునీల్

బ్రాహ్మణ సంఘం పెద్దలతో దొరబాబు

## బ్రాహ్మణ సంఘాలతో దొరబాబు

ప్రజాశక్తి – సామర్లకోట

వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ స్థానికుడైన తనకు ఎంఎల్ఎగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిందని, తన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి, కౌన్సిలర్ జట్ల మోహన్, సొసైటీ అధ్యక్షుడు మేక శ్రీనివాస రావు, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోస్టల్, హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి – పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి స్థానిక లూథరన్ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ఆదివారం కూడా కొనసాగింది. అలాగే నియోజకవర్గ పరిధిలో ఎంపిక చేసిన ఓటర్లకు వారి ఇంటి వద్ద రెండవ రోజు ఆదివారం హోం ఓటింగ్ కొనసాగిందని ఆర్ఒ సీతారామారావు తెలిపారు. లూథరన్ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అధికారులు, సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను పర్యవేక్షిస్తున్న ఆర్ఒ సీతారామారావు

రంగనాగ్‌ను సత్కరిస్తున్న వ్యాయామ కళాశాల విద్యార్థులు

## రాజప్ప విజయానికి కృషి

ప్రజాశక్తి – సామర్లకోట

నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో టిడిపి పెద్దాపురం నియోజవర్గం అభ్యర్థి నిమ్మకాయల చిన్నరాజప్ప విజయానికి కృషి చేస్తామని సామర్లకోట వ్యాయామ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు తెలిపారు. ఆదివారం మండలంలోని రాజప్ప నివాసంలో ఆయన తనయుడు యువ నాయకుడు నిమ్మకాయల రంగనాగ్‌ని కలిసి పూలమాలలు వేసి సత్కరించారు. కూటమి అభ్యర్థి విజయానికి తామంతా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.కాసులు, నిమ్మకాయల కిరణ్‌కుమార్, వ్యాయామ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనసేన ప్రచారంలో న్యాయవాదులు

## పవన్ కోసం ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి – యు.కొత్తపల్లి

ఒకపక్క ఎండ వేడిమి, ఉక్క పోతను సైతం లెక్కచేయకుండా కొత్తపల్లి మండలంలో జనసేన నాయకులు ఆదివారం ప్రసారం ముమ్మరం చేశారు. వై.నాగబాబు ఆధ్వర్యంలో డికె.చైతన్య గుంటూరు విశాఖ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన న్యాయవాదులు ఉప్పాడలోని మాయా పట్నంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అదేవిధంగా గంగోలిపేట సెంటర్లో ఉన్న వ్యాపార సమదాయాల వద్దకు వెళ్లి జనసేన నాయకులు జనసేన కరపత్రాలను చేత భూని ప్రతి ఒక్కరు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని అభ్యర్థించారు. పవన్ కళ్యాణ్ గెలుపుతోపాటు ఎంపీ ఉదయశ్రీనువాస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి రాంబాబు, ఎరుపల్లి దేవుడు పాల్గొన్నారు.

నీట్ పరీక్షలు జరుగుతున్న ప్రాంతంలో విద్యార్థులు

## ప్రశాంతంగా నీట్ పరీక్ష

ప్రజాశక్తి - సామర్లకోట

వైద్య విద్యా కోర్సులకు సంబంధించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ ఆదివారం సాయంత్రం సామర్లకోట మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలోని ఉండూరు లక్ష ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్లో నీట్ ప్రవేశ పరీక్ష ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రవేశద్వారం నిర్వహకులు తెరచి ఉంచగా పరీక్షా అద్దాలు వారి కుటుంబీకులు పరీక్ష కేంద్రం వద్దకు చేరుకున్నారు. వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చెట్ల కింద అభ్యర్థులు వారి కుటుంబీకులు నిరీక్షించారు. సెంటర్ సూపరింటెండెంట్ వందన బొహర, పరిశీలకులు డాక్టర్ కె.సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు.

జాతరలో పాల్గొన్న యాత్రికులు

## నూకాలమ్మ జాతరకు పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోటలో జరుగుతున్న నూకాలమ్మ జాతర సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో ఆలయ ప్రాంగణాలతోపాటు రహదారులన్నీ కిక్కిరిసాయి. దేవస్థానం కార్యనిర్వహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ, దేవస్థానం ఛైర్మన్ గవరసాన వీరాస్వామి ఆధ్వర్యంలో యాత్రికులు ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించారు. క్యూలైన్లలో యాత్రికులు గంటల తరబడి వేచి ఉండకుండా వేగవంతంగా అమ్మవారిని దర్శించుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని క్యూ లైన్ లలో కూడా యాత్రికులకు మంచి నీటి సరఫరా చేశారు. దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తలు భావిశెట్టి గంగరాజు, రొంగల తమ్మారావు, లక్కాకుల కృష్ణ, మండ త్రిమూర్తులు, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు సేవలందించారు.

### మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ

నూకాలమ్మ జాతరకు వచ్చిన యాత్రికులు, పిల్లలకు శ్రీ గీతా శివ భక్త సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంటా రామస్వామి, ఎలిశెట్టి వెంకటేశ్వర్లు, రెడ్డి బాబులు, ఊటా నాగబాబు, గవరసాన సూరిబాబు, ఒబిలి శెట్టి నాగభూషణం పాల్గొన్నారు.

### మరిడమ్మ ఆలయం వద్ద మజ్జిగ చలివేంద్రం

స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద ఆదివారం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. రామమోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలను దృష్టిలో పెట్టుకుని ఈ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది కెవిడి.దుర్గాప్రసాద్, బి.లోవరాజు, జి.క్రాంతివీర్, వరహాలు పాల్గొన్నారు.

## జనసేన అభ్యర్థుల కోసం ప్రచారం

ప్రజాశక్తి - కరప

మండలంలోని నడకుదురు గ్రామంలో జనసేన పార్టీ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజయం కోసం టిడిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, పంతం నానాజీ తనయుడు సందీప్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ పాల్గొని తమ ఓటు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ప్రముఖ న్యాయవాది సలార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పేర్రాజుపేట వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గాంధీ గుడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ఉపయోగించుకుని ఎన్నో విజయవంతమైన కార్యక్రమాలను పూర్తి చేసుకున్నామన్నారు అయితే ప్రస్తుతం దేశ మార్కెట్‌లోకి అంతర్జాతీయ పెట్టుబడిదారులు ప్రవేశించి మెజారిటీ ప్రజల జీవన పద్ధతులను శాసించే స్థాయికి వచ్చాయన్నారు. ఈ తరుణంలో జరుగుతున్న ఎన్నికల్లో డబ్బు, మద్యం, మత్తు పదార్థాలతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి విజయం సాధించాలని చూస్తున్న స్వార్థపూరితమైన అభ్యర్థులను ఓడించేందుకు ప్రతీ ఒక్క ఓటరు తమ ఓటు హక్కును

ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న గాంధీ గుడి ట్రస్ట్ ప్రతినిధులు

వినియోగించుకోవాలని కోరారు. కోఆర్డినేటర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ గడిచిన నాలుగు రోజులుగా కాకినాడ నగరంలో గాంధీ గుడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌పిఎ జిల్లా సహాయ కార్యదర్శి టిఎస్ఎన్.రెడ్డి, బి.సత్యనారాయణ, గుత్తి రామకృష్ణ, యుటిఎఫ్ నాయకులు ఆవాల హరి, జనవిజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి కామాడీ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాగబాబును అభినందిస్తున్న అధికారులు

## నాగబాబుకు మూడు పతకాలు

ప్రజాశక్తి - సామర్లకోట

గత నెల 26 నుంచి 28వ తేదీ వరకు ముంబైలో జరిగిన 43వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ 2024లో సామర్లకోటకు చెందిన యాతం నాగబాబు మూడు పతకాలను సాధించాడు. 400 మీటర్ల రిలే పోటీలో బంగార పతకాన్ని, 800 మీటర్ల పరుగు పోటీలో వెండి పతకం, 100 మీటర్ల రిలే పరుగు పోటీలో వెండి పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఎంపిడిఒ శ్యాంసుందర్, తహశీల్దార్ శ్రీనివాసులు అభినందించారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి -జగ్గంపేట

నియోజకవర్గ పరిధిలోని గోకవరం మండల ఉద్యోగస్తులు ఆదివారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గోకవరం మండలం నుంచి ఎన్నికల విధులకు ఎంపిక చేసిన ఉద్యోగులను జగ్గంపేటలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు ఆదేశించారు. దీంతో శనివారం ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు మీకు ఓట్లు లేవని స్థానిక అధికారులు చెప్పడంతో వారు వెనుతిరిగి వెళ్లిపోయారు. పోలింగ్ అధికారులకు ఓటు హక్కు లేకపోవడంపై విమర్శలు వచ్చాయి. దీంతో ఆదివారం ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించడంతో రెండో రోజు 362 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 989 మంది ఉద్యోగస్తులు ఓటు హక్కును వినియోగించుకుంటారని రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

# 'వైసిపి పాలనలో ఎస్‌సిలకు తీరని అన్యాయం'

ప్రజాశక్తి - కోటనందూరు

వైసిపి పాలల్లో ఎస్‌సిలకు తీరని అన్యాయం జరిగిందని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి యెర్రం సుధీర్‌కుమార్ అన్నారు. ఆదివారం తునిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎస్‌సిలు, బిసిలకు అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రోస్టర్ విధానం అమలు కాలేదన్నారు. గత ప్రభుత్వాల్లో ఎస్‌సిలకు అమలు చేసిన 27 సంక్షేమ పథకాలను సైతం సిఎం జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, విదేశీ విద్య, స్కాలర్ షిప్ పథకాలను రద్దుచేసి విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఎస్‌సి ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాల్సిన ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించి వారికి తీరని అన్యాయం చేశారని అన్నారు. ఒకపక్క ఎస్‌సిల అభివృద్ధికి తీరని ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే మరోపక్క ఎస్‌సిలపై దాడులు, హత్యలు, అత్యాచారయత్నాలు వంటి సంఘటనలు పెరిగిపోయాయని అన్నారు. ఎస్‌సి యువకుడిని హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారని, అలాగే పోలీస్‌స్టేషన్‌లోనే దళిత యువకుడిని శిరోముండనం చేసిన

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌కుమార్

ఉదంతాలు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే చోటుచేసుకున్నాయని అన్నారు. అలాగే వెంకటాయపాలెంలో దళితులకు శిరోముండనం చేసి నిందుతులకు కోర్టు శిక్ష విధించిందని, అయినా ఆ నిందుతుడికి ఎంఎల్ఎ అభ్యర్థిగా వైసిపి పోటీలో నిలిపిందని అన్నారు. దళిత వ్యతిరేక పార్టీగా నిలిచిన వైసిపిని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తుని నియోజకవర్గ సమతా సైనికుల అధ్యక్షులు బోడపాటి శ్రీను, తుని నియోజకవర్గ కార్యదర్శి శాఖ రామకృష్ణ, సభ్యులు ప్రసన్న, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కోసం నటుడు ధర్మతేజ్ ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో జనసేన అధినేత, మా మావయ్య పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసి గెలిపించాలని సుప్రీమ్ హీరో సాయి ధర్మతేజ్ కోరారు. ఆదివారం పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో ఆయన రోడ్డు షో నిర్వహించారు. మండలంలో పాత కందరాడ గ్రామంలో ప్రారంభమైన రోడ్డు కందరాడ, కుమారపురం మీదుగా చిత్రాడకు చేరుకుంది. అనంతరం గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట, తాడిపర్తి, కొడవలి, వన్నెపూడి గ్రామం వరకు సాగింది. ఆయా గ్రామాల్లో హీరోను చూసేందుకు వయస్సుతో సంబంధం లేకుండా జనాలు రోడ్డుకు ఇరువైపు ఎదురు చూశారు. రోడ్డు షో పొడవునా పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సాయి ధర్మతేజ్ మాట్లాడుతూ తాను రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు అభిమానులు అంతా తాను క్షేమంగా ఇంటికి రావాలని పూజలు, ప్రార్థనలు చేశారని, దాని ఫలితంగానే ఆరోగ్యంగా మీ ముందుకు

రోడ్డు షోలో మాట్లాడుతున్న సినీ హీరో సాయి ధర్మతేజ్

వచ్చానన్నారు. ప్రేక్షకుల అభిమానానికి తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మావయ్య పవన్ కళ్యాణ్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్, కూటమి పార్టీల నేతలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు తగవు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడలో జరిగిన ఎన్నికల సభలో తనపై టిడిపి అధినేత చంద్రబాబు, ఎంఎల్ఎ అభ్యర్థి వనమాడి కొండబాబులు చేసిన ఆరోపణలు నిజం కాదని వైసిపి కాకినాడ అర్బన్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతోనే 2019లో ఆ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఇప్పుడు మళ్ళీ మూడు పార్టీలు కలిసి ప్రజల మధ్యకు వచ్చి అమలు సాధ్యం కానీ హామీలను ఇస్తున్నారన్నారు. టిడిపి, జనసేనను నమ్మడం లేదు కాబట్టే బిజెపి మేనిఫెస్టోకి సంబంధం లేదని చెబుతుందన్నారు. 14 ఏళ్ల సిఎంగా చేసిన చంద్రబాబుకు కాకినాడ పోర్టులో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతుండడం విడ్డూరంగా ఉందన్నారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేసిన పట్టించుకోను కాని, కాకినాడ నగరాన్ని తప్పుదోవ పట్టించే విధంగా దూషించడం తగదన్నారు. కొండబాబు అక్రమ వ్యాపారాలు తనకు తెలుసు అన్నారు. పేకాట క్లబ్బులను, గంజాయి అమ్మకాలను ప్రోత్సహించింది ఆయనే అన్నారు. ఒక్క స్థలం ఆక్రమించుకున్నట్లు తనపై నిరూపిస్తే యావదాస్తి రాసిస్తానని సవాల్ విసిరారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసిన కొండబాబుపై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానన్నారు. పోలీసులు క్రిమినల్ చర్యలు గనుక తీసుకోకపోతే కొండబాబుపై పరువు నష్టం దావా వేస్తానని ప్రకటించారు.

## టిడిపి, జనసేన విజయం కోసం ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి ఒరుపుల సత్యప్రభ, జనసేన కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజయం కోసం కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీచేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కె..సుబ్రహ్మణ్యం, నాగు, సలీం పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళల సంక్షేమం టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాసులను సైకిల్, గ్లాస్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని రాజప్ప కుమార్తె శివ కళ్యాణి, కోడలు సృజన విజ్ఞప్తి చేశారు. ఆదివారం సామర్లకోట 24వ వార్డులో టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి ఆధ్వర్యంలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గోలి వెంకటఅప్పారావు చౌదరి, దొరబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ముత్యం రాజబాబు, టిడిపి నాయకుడు నిమ్మకాయల కిరణ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో యువతే నిర్ణయాత్మకం

## యువత, మహిళలు ఎటు మొగ్గితే ఆ పార్టీదే విజయం

ప్రజాశక్తి-రాజోలు

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం లాంటిది. దేశాభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేసేవారిని ఎన్నుకోవడానికి ఓటు ఒక చక్కటి మార్గంగా పనిచేస్తుంది. ఓటు హక్కును పొందడానికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులే. అర్హులైన వారు ఓటు హక్కు పొందడానికి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. చదువుకున్న యువత సకాలంలో ఓటు హక్కు పొందితే దీనికి మరింత సార్థకత చేకూరుతుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు పొందేలా ఎన్నికల సంఘం కషి చేస్తున్నది. దేశంలో పార్లమెంట్, శాసనసభలకు ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 1980 వరకు వయోజనుల ఓటు హక్కు 21 ఏళ్లగా ఉండేది. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఓటుహక్కును 18 ఏళ్లకు కుదించారు. అప్పటి నుంచి 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించింది రాజ్యాంగం. ఇప్పుడు రాష్ట్రంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వచ్చింది.

### పెరిగిన కొత్త ఓటర్ల సంఖ్య

ఒకవైపు ఉరకలేసే ఉత్సాహంతో యువత, మరోవైపు అనుభవంతో తలపండిన వృద్ధతరం. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును పెద్ద ఎత్తున ఉపయోగించుకోనున్నారు. వీరితోపాటు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నవారి సంఖ్య సైతం జిల్లాలో వీరి సంఖ్య గణనీయంగా ఉంది.. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 15,18,195 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 7,52,909 మంది కాగా, మహిళలు 7,65,266 మంది. పురుషులు కన్నా మహిళలు 12,357 మంది అధికంగా ఉన్నారు. గడిచిన మూడు నెలలుగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో కొత్త ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. ఈసారి 33,021 మంది వరకు కొత్త ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరితో 40 శాతం వికలాంగత్వం కలిగిన వికలాంగ ఓటర్లు 25,963 మంది ఉన్నారు.

### కోనసీమ జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలో 18 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న యువ ఓటర్లు 33,201 మంది వరకు ఉన్నారు. వీరిలో పురుషులు 18,218 మంది కాగా, మహిళలు 14,982 మంది, ఒక ట్రాన్స్ జెండర్ ఉన్నారు. జిల్లాలో కొత్తపేట నియోజకవర్గంలో 5,890 మంది ఓటర్లు ఉన్నారు. ఓటు నమోదు వయసు వచ్చిన ప్రతి ఒక్కరు ఈసారి ఉత్సాహంగా ముందుకు వచ్చి నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. వద్ద ఓటర్లలో అంటే 85 ఏళ్లకు పైబడిన వారు 8,366 మంది వరకు ఉన్నారు. వీరిలో పురుషులు 3,114 మంది, మహిళలు 5,252 మంది కావడం గమనార్హం. యువ ఓట ర్లలో పురుషులు అధికంగా ఉండగా ఉండగా, వద్ద ఓటర్లలో మహిళలు ఎక్కువ మంది ఉన్నారు. 85 ఏళ్లు దాటిన వారికి ఈసారి ఇంటి వద్ద నుంచే వేసే అవకాశాన్ని ఎన్నికల కమి షన్ కల్పించింది. దీనితో పెద్ద వయసున్న వారు ఓటు వేసే ందుకు వ్యయప్రయాసలకు లోను కావాల్సిన అవసరం లేదు.

# పోలింగ్ ప్రక్రియపై అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా**

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికలు 2024 సూక్ష్మ పరిశీలకులకు పోలింగ్ ప్రక్రియ పట్ల పూర్తి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వీరు పోల్ ప్రక్రియను విభిన్న కోణాలలో పరిశీలించాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఆపరేషన్ అవగాహన ఉండాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు స్వతంత్రం గా, స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఎన్ని కల నిర్వహణలో చాలా కీలక భూ మిక పోషించాలన్నారు. పరిశీలన వ్యవస్థను బలో పేతం చేసేందుకు, అవసరమైన చోట సూక్ష్మ పరిశీలకు లను నియమించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు. సూక్ష్మ పరిశీలకులు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఎన్నికల ఆర్డర్ తో పాటు ఫారమ్ 12 నింపి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నా రు పోలింగ్ ప్రారంభానికి కనీసం 90 నిమిషాల ముందు అంటే మాక్ పోల్ ప్రారంభమయ్యే సమయంలో సూపర్ పరిశీలకులు పోలింగ్ స్టేషన్‌లో ఉండాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు.పోలింగ్ రోజుకి ఒక రోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో రిపోర్ట్ చేయాలని మాక్ పోల్ సమయంలో పోలింగ్ పార్టీతో పాటు ఉండాలని సాయంత్రంలోగా పోలింగ్ స్టేషన్‌కు చేరుకోవాలని సూచించడమైనది. సూక్ష్మ పరిశీల కులకు ఫొటో గుర్తింపు కార్డ్ ఎంట్రీ పాస్ ఇవ్వబడుతుందన్నారు. పోలింగ్ సిబ్బందితోపాటు రిసెప్షన్ కేంద్రాన్ని తప్పనిసరిగా రావాల్సి ఉంటుంద న్నారు తమ నివేదికను సాధారణ పరిశీలకులకు నివేదించాలన్నారు రిటర్నింగ్ అధికారి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు వివిధ అధికారులను కలవాలన్నారు. వెబ్ క్యాస్టర్‌లు, వీడియోగ్రాఫ్లను సూక్ష్మ పరిశీలకుల ను గమనించాలన్నారు పోలింగ్ స్టేషన్‌లో హామీ ఇవ్వబడిన కనీస సౌకర్యాల లభ్యతను తనిఖీ చేయా లన్నారు మాక్ పోల్ సమయంలో సి యు, బి యు, వివి ప్యాట్ లతో పోల్ నిర్వహించాలని సూచించారు. సూక్ష్మ పరిశీలకులు ఒక మూసివున్న కవరులో సేకరణ కేంద్రంలోని

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

సాధారణ పరిశీల కులకు నివేదికను సమర్పిం చాలన్నారు.సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకులు సమర్పించిన నివేదికను పరిశీ లిస్తారన్నారు పోలింగ్ ఏజెంట్ల నియమాక పత్రాలను తనిఖీ చేయాలన్నారు. గైడ్‌లైన్ ప్రకారం మాక్ పోల్ సమయంలో నోటా తో సహా అన్ని బటన్‌ను నొక్కడం ద్వారా కనీసం 50 ఓట్లు వేయాలని, మాక్ పోల్ పూర్తయిన తర్వాత డ్రాప్ బాక్స్ నుంచి వివి ప్యాట్ స్లిప్‌లను బయటకు తీస్తారని పోలింగ్ ఏజెంట్ల సంతప్తి చెందిన పిదప సాధారణ పోలింగ్‌కు సిద్ధం కావాలన్నారు. గ్రీన్ పేపర్ సీల్‌పై ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ఏజెంట్ల సంతకం చేస్తారన్నారు. మొత్తం పోలింగ్ ప్రక్రియపై, పోలింగ్ అధికారులు, పోలింగ్ ఏజెంట్లపై నిఘా ఉంచి ఓటింగ్ సజావుగా జరిగేలా పూర్తి సమన్వయం వహిం చాలన్నారు . అనుబంధం-28 పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులనివేదికగాఎన్నికల సంఘం నిర్ణయించిందన్నారు

# సీ విజిల్ ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ, సీ విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా పౌరుల నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం మే 4న 19 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందాయన్నారు. వీటిలో 17 ఫిర్యాదులను వంద నిమిషాల్లోపు పరిష్కరించామని, రెండు ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా మార్చి నెల 16వ తేదీ నుంచి మే 4 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి 634 ఫిర్యాదులు రాగా వాటిలో 121 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించినవి కావని ధ్రువీకరించామన్నారు. మిగిలిన ఫిర్యాదులు 511 ఉండగా వాటిలో 100 నిమిషాల్లోపు 473 ఫిర్యాదులను వంద నిమిషాల లోపు పరిష్కరించామన్నారు. మిగి లిన 38 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాత పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి మార్చి నెల 16 వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు 44 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెలగపూడి నుంచి అందాయన్నారు. వీటిలో 37 ఫిర్యాదు లను పరిష్కరించామన్నారు. 7 ఫిర్యాదులు మాత్రం పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు.

# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలోని దుద్దకూరు లో ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంలో కార్మికుల విజయోత్సవ సభ ప్రగశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బి.కొండారెడ్డి కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేదంగి చిట్టిబాబు, కెఎన్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.జాన్ రాజు తదితరులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మార్గదర్శకుడు కారల్ మార్క్స్ అని, ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినదించిన మొదటి వ్యక్తి కారల్ మార్క్స్ అని అన్నారు. నేటి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలకు మార్గదర్శి మార్క్స్ సిద్ధాంతం అని వక్తలు అన్నారు అదేవిధంగా ఈ మధ్యకాలంలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో లారీ డ్రైవర్లు లోడింగ్ ట్రాక్టర్ డ్రయివర్ల నూతన వేతన ఒప్పందాలు పోరాడి సాధించుకున్నారని ఇది కార్మిక వర్గ పోరాట విజయమని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు కార్మిక హక్కులు హరిస్తోందన్నారు. అటవీ సంపదను అంబానీ ఆదానీలకు అప్పజెప్పడానికి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీల పైన మారణకాండ జరుపుతోందని, ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను సభ ఏకగ్రీవంగా ఖండించింది. ఆదివాసీలకు అండగా అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలపాలన్నారు. ఈ సభలో సాంస్కృతిక గీతాలు మస్తాన్ శ్రీనివాస్ జాన్ రాజు ఆలపించారు యానియన్ల నాయకులు ఆకాష్ రాజు, గంటా కష్ణ, కె.కార్తీక్ ప్రసాదరావు 250 మంది కార్మికులు పాల్గొన్నారు.

సభలో పాల్గొన్న పలువురు నాయకులు

సుబ్బరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

## పాత్రికేయుడు సుబ్బరాజు మృతి తీరని లోటు

ప్రజాశక్తి-కడియం

మండపేట 'ప్రజాశక్తి' విలేకరి పల్లి సుబ్బరాజు మృతి ప్రెస్‌క్లబ్‌కు తీరని లోటని మండపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రెడ్డి ఒమేష్ ఆన్నారు. మండపేట విబిసి న్యూస్ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన విలేకరి పల్లి సుబ్బరాజు సంతాప సభ ఆదివారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు లు పాల్గొని సుబ్బరాజు తో తమకు గల అనుబంధాలను స్మరించుకున్నారు. సుబ్బరాజు చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పిం చారు. బుధవారం జర్నలిస్టు కుటుంబం అంతా ఏడిద వెళ్లి సుబ్బరాజు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందిం చాలని సభ్యులు తీర్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయ కులు నరాల రమేష్, తాతపూడి సుధీర్, బొల్లోజు మల్లేశ్వర్, దార్ల స్వామి, యన్నన సూర్య ప్రకాష్, జాయిన సాయి సత్య నారాయణ, వింజరపు శివ, మోహన్, అర్జున్, కోట సతీష్, గుడ్ల రవీంద్రబాబు, వేమగిరి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు' ఆలమూరు' మండల సమావేశం

ప్రజాశక్తి-ఆలమూరు

మాట్లాడుతున్న ఎంపిడిఒ మేరీ రోజ్

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 6న ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరుకావాలని ఆమె కోరారు. ఆమెతో పాటుగా మండల పరిషత్ సూపర్డెంట్ రామ్ స్వరూప్ ఉన్నారు.

చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ

## చెముడులంకలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక సెంటర్ వద్ద గడచిన వారం రోజులుగా జనసేన నేతల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించి, ఆదివారం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు తమ్మన భాస్కరరావు, జనసేన నాయకులు కర్రి వీరబాబు, పాలూరి అర్జున్ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు వేగంగా ఉపశమనాన్ని ఇచ్చేది మజ్జిగ మాత్రమేనని అన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తమ దాతత్వాన్ని చాటుకుని ప్రయాణికుల దాహార్తి తీర్చాలని విజ్ఞప్తి చేశారు. యూత్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## రాంజీపురంలో తాగునీటి ట్యాంకర్ ఏర్పాటు

ప్రజాశక్తి-గోకవరం

కృష్ణునిపాలెం గ్రామ పంచాయితీ శివారు రాంజీపురం గ్రామంలో ప్రజలు మూడు రోజుల నుండి మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. ఉప సర్పంచ్ కిషోర్ మంచినీటి ట్యాంకర్ ద్వారా వారికి నీటిని అందించారు. తన సొంత ట్రాక్టర్‌తో గోకవరం పంచాయతీలో ఉన్న ట్యాంకర్ ను తీసుకుని వచ్చి వాటర్ నింపి వారికి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కిషోర్ కు ఆయనతో పాటు టిడిపి గోకవరం మండల మీడియా కో ఆర్డినేటర్, కొంగరపు రాజుకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో కొంగరపు చినబాపిరాజు, మడకం నరసింహం పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా 4,520 ఓట్లు

ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది కోసం ఆయా నియోజకవర్గాల కేంద్రంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో ఆదివారం జిల్లావ్యాప్తంగా 4520 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. తుని నియోజకవర్గం నుండి 585, ప్రత్తిపాడు 335, పిఠాపురం 764, కాకినాడ రూరల్ 1207, కాకినాడ అర్బన్ 773, పెద్దాపురం 510, జగ్గంపేట 346 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

**కాకినాడ** ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది కోసం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో ఆదివారం 819 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. స్థానిక పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు ఆదివారం పర్యవేక్షించారు. తొలిరోజైన శనివారం 642 మంది ఓటు హక్కు వినియోగించుకోగా రెండవ రోజైన ఆదివారం 819 మంది ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆర్ఒ వెంకటరావు మాట్లాడుతూ సోమవారం కూడా పిఒ, ఎపిఒ, బిఎల్ఒలతో పాటు అత్యవసర విధుల్లో ఉండే సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకుంటారన్నారు. ఇతర జిల్లాల్లో ఓటు ఉండి, ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు ఇదే ప్రాంగణంలో 7,8 తేదీలలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చునన్నారు.

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఒకరోజు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులను జారీ చేశారని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిఒఆర్టి నెంబర్ 845, తే.04.05.2024ను జారీ చేసినట్టు తెలిపారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వీలుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల అభ్యర్థన మేరకు సంబంధిత అధికారులు ఒకరోజు ప్రత్యేక క్యాజువల్ సెలవును మంజూరు చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**పెద్దాపురం** అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక లూథరన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆదివారం 510 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. ఆదివారం ఆయన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ నెల 4 , 5 తేదీల్లో వివిధ కారణాలతో ఓటు హక్కు వినియోగించుకోని వారు ఈ నెల 6 వన జరిగే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు.

**పిఠాపురం** అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ రెండో రోజు ఆదివారం 556 మంది వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి ఎస్.రామసుందర్ రెడ్డి తెలిపారు. స్థానిక బిఎంఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ మొత్తం ఓట్లు 2,057 ఉన్నాయని రెండు రోజుల్లో 999 మంది తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని సోమవారం కూడా పోస్టల్ బ్యాలెట్ కువఅవకాశం ఉందనిఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

**అమలాపురం** జిల్లావ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6,927 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. జిల్లావ్యాప్తంగా పిఒ, ఎపిఒ, ఇతర పోలింగ్ సిబ్బంది సూక్ష్మ పరిశీలకులు 11, 671 మంది ఉండగా వీరిలో ఆదివారం సాయంత్రం వరకు

పెద్దాపురంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్ఒ

6,927 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారన్నారు. ఈ నెల 6, 7 తేదీల్లో పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవల పరిధిలో ఉన్న ఉద్యోగులు, ఎన్నికల విధులు నిర్వహించే వీడియోగ్రాఫర్స్, డ్రైవర్స్ సెక్టార్ ఆఫీసర్స్, బిఎల్ఒలు రూట్ ఆఫీసర్లతో పాటు ఆదివారం వివిధ కారణాల చేత ఓటు హక్కు వినియోగించుకోలేకపోయిన ఉద్యోగులు కూడా ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 6, 7 వ తేదీలలో ఓటు హక్కు వినియోగించుకోలేని ఉద్యోగులు ఈనెల 8వ తేదీన సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో కూడా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చున్నారు. కోనసీమ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు అమలాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 7, 8వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవచ్చున్నారు.

## 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి-కాకినాడ

సాధారణ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు కాకినాడలోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన వారికి ఈనెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 12:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈనెల 8వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి, రాజమండ్రి రూరల్, కొవ్వూరు నియోజకవర్గాలతో పాటు అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు సంబంధించిన ఉద్యోగులు, మధ్యాహ్నం 12:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి సిటీ, రాజానగరం, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు కాకినాడ జిల్లా ఫెసిలిటేషన్ సెంటర్ పీఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా కాకినాడ జిల్లాలో ఓటు హక్కు కలిగి పొరుగు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఆయా జిల్లాల్లో ఆయా తేదీలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె. నివాస్ తెలిపారు. కాకినాడ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఏ జిల్లాకు సంబంధించిన వారు అయినా ఆయా జిల్లాల నుంచి పోస్టల్ బ్యాలెట్ ను తీసుకురావడం జరిగిందని, అందరూ కూడా జిల్లా ఫెసిలిటీషియన్ సెంటర్ లో పైన తెలిపిన తేదీలలో తమ ఓటు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఏ కారణాలు చేత అయిన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోలేని ఉద్యోగులు తమ ఓటు ఏ నియోజకవర్గంలో ఉందో ఆ నియోజకవర్గం ఆర్వో వద్ద ఈనెల 7, 8 తేదీలలో తమ ఓటు హక్కును వినియోగించు కొనేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ సి ఈ ఓ ప్రతేక వసతి కల్పిస్తూ ఆదేశాల జారీ చేశారని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. కాకినాడ జిల్లాలో ఆర్వోలు వద్ద ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లకు మంచి స్పందన వచ్చిందని, ఆయా ఎన్నికల సిబ్బంది అందరూ కూడా మంచిగా వచ్చి సజావుగా ఓటు వేస్తున్నరని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాట్లు

**రాజమహేంద్రవరం రూరల్ :** సార్వత్రిక ఎన్నికల విధుల్లో, అత్యవసర సేవలు అందించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో, నియోజకవర్గాల పరిధిలో విస్తతమైన ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఓటరూ ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమాచారం అందించామని, వారి తరపున ఏజెంట్ల ను నియమించుకుని, సంభందిత రిటర్నింగ్ అధికారికి వివరాలు తెలియ చెయ్యాలని స్పష్టం చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కలిగిన ప్రతి ఒక్క ఉద్యోగీ పోస్టల్ బ్యాలెట్ తప్పనిసరిగా వినియోగించుకోవాలని, జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.మాధవీలత ఆదేశించారు.

కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

## తోట త్రిమూర్తులను చిత్తుగా ఓడించాలి

### శిరోముండనం బాధితుల కమిటీ పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

నేరస్తుడైన తోట త్రిమూర్తులను రాబోయే ఎన్నికల్లో మండపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలందరూ గమనించి చిత్తుగా ఓడించాలని వెంకటాయపాలెం శిరోమండనం బాధితుల న్యాయ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఇప్పటికైనా శిరోమండనం బాధితులకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురంలో స్థానిక బివి రమణయ్య కాలనీలో దళిత ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి లోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక, పౌర హక్కుల సంఘం, పిడిఎస్‌యు, దళిత బహుజన మహిళా శక్తి, అఖిల భారత రైతు కూలీ సంఘం, పిడిఎం, కెవిపిఎస్, విసికె పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిబి లోక్ మాట్లాడుతూ వెంకటాయపాలెం దళిత యువకులకు శిరోమండనం చేసి 29 ఏళ్లుగా కేసు నుంచి తప్పించుకోవడానికి అక్రమంగా విశ్వ ప్రయత్నాలు చేసిన ప్రధాన నిందితుడు తోట త్రిమూర్తులకు కోర్టు జైలు శిక్ష వేసినప్పటికీ వైసిపి ఎంఎల్ఎ టికెట్ ఇవ్వడం అప్రజాస్వామికమన్నారు. 29 ఏళ్లుగా అనేక ఒడిదుడులకు తట్టుకొని నిందితుడు తోట త్రిమూర్తులు చేసిన అరాచకాలకు నిలబడి పోరాటం చేసిన బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం తోట త్రిమూర్తులకు వేసిన శిక్ష ఆమోదయోగ్యంగా లేదని శిక్షను ఐదేళ్ల వరకూ పెంచాలన్నారు. నేరస్తులను చట్టసభలకు పంపడం సిగ్గుచేటన్నారు. శిరోమండనం కేసులో బాధితులకు పూర్తిస్థాయి న్యాయం చేయడానికి ప్రభుత్వమే ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేయాలని నేరస్తుడికి విధించిన శిక్షను పెంచి తక్షణం అమలు చేయాలని బాధితులను చట్టప్రకారం అన్ని విధాల ఆదుకోవాలని ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి తోట త్రిమూర్తులను ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించి ఎంఎల్‌సి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో న్యాయ పోరాట కమిటీ కో కన్వీనర్ రేవు నాగేశ్వరరావు, హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏడిద రాజేష్, డిబిఎంఎస్ జాతీయ కన్వీనర్ కొంకి రాజమణి, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.బాబూరావు, పిడిఎం నాయకుడు దీపాటి శివప్రసాద్, కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షుడు శెట్టిబత్తుల తులసీరావు, విసికె పార్టీ జిల్లా అధ్యక్షుడు బొంతు రమణ, దళిత సేన అధ్యక్షుడు మెండి దేవిడ్ అంబేద్కర్, మాల మహానాడు నాయకులు గెద్దాడ బుద్ధరాజ్, కొండేపూడి రవి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ శుక్లా

ప్రజా సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న డిబి.లోక్

## పోస్టల్ బ్యాలెట్ విధానం పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందుగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు. రామచంద్రపురం పట్టణంలోని వివిఎం డిగ్రీ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రామచంద్రపురం ఎన్నికల అధికారి ఆర్‌డిఒ సుధాసాగర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన ఏర్పాట్లను ఆయన వివరించారు. మూడు రోజులపాటు పోస్టల్ బ్యాలెట్ అనుమతులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయన వెంట రామచంద్రపురం తహశీల్దార్ ఎం.వెంకటేశ్వర రావు పలువురు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇవిఎంల కమిషనింగ్ పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యంత పారదర్శకంగా ఇవిఎం యూనిట్లలో బ్యాలెట్ పత్రాల జోడించే కమిషనింగ్ ప్రక్రియ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి మినర్వా విద్యాసంస్థలో నిర్వహిస్తున్న ఇవిఎం, వివిప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి ఇవిఎం, వివిప్యాట్స్ కమిషనింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఇవిఎం యూనిట్‌కు బ్యాలెట్ పత్రాన్ని అనుసంధానం చేస్తారన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ ఆయా రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో అత్యంత పారదర్శంగా చేపట్టినట్లు వెల్లడించారు. తొలుత జిల్లా కలెక్టర్ ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించి, అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఆర్ఒ ఎ.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.